

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 235 | పేజీలు 10 | వెల 4/- | సోమవారం 11 ఆగష్టు 2025


## హంద్రీ-నీవాలో
# కృష్ణమ్మ పరవళ్లు

### నా మనసు పులకరిస్తోంది: సీఎం చంద్రబాబు


**అమరావతి, ఆగస్టు 10(ఎల్లో సింగం):** రాయలసీమ రైతులకు జీవనాధారమైన హంద్రీ-నీవా ప్రాజెక్టు ఇప్పుడు కృష్ణమ్మ ప్రవాహంతో కళకళలాడుతోంది. ఈ దృశ్యాన్ని చూసిన సీఎం చంద్రబాబు నాయుడు తన ఆనందాన్ని ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు.

రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగు నీరందించే హంద్రీ-నీవా ప్రాజెక్టులో కృష్ణమ్మ పరవళ్లు చూసి నా మనసు పులకరిస్తోంది, అని సీఎం పేర్కొన్నారు.

ప్రతి ప్రాజెక్టు నిండేలా, ప్రతి చెరువుకూ నీరు అందేలా, చివరి పొలాన్ని కూడా తడిపేలా ప్రణాళికాబద్ధంగా చేపట్టిన కాల్వల విస్తరణతో రైతన్నల ఆశలు నెరవేరుతున్నాయని ఆయన అన్నారు.

రికార్డు సమయంలో కాల్వల విస్తరణ చేపట్టడమే ఈ విజయానికి మూలకారణం. ఈ సీజన్‌లో చివరి భూముల వరకు సాగునీరు చేరాలన్న మా కల ఇప్పుడే సాకారమవుతోంది. రైతుల ముఖాల్లో చిరునవ్వు కనిపించడమే మా సంకల్పానికి బలాన్నిస్తోంది, అని చంద్రబాబు ట్వీట్‌లో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా హంద్రీ-నీవా కాల్వలో ప్రవహిస్తున్న కృష్ణమ్మ పరవళ్ల వీడియోను కూడా జతచేశారు, అది నెటిజన్లలో ఆకర్షణగా మారింది. రాష్ట్రంలో నీటి ప్రాజెక్టుల పునరుజ్జీవనానికి ఇదే ప్రథమ అడుగుగా భావిస్తూ, రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం పని చేస్తోందని రైతు సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.



### తాండవ జలాశయం నుంచి సాగునీటి విడుదల

- 51,000 ఎకరాలకు జీవనాధారం
- తాండవ రిజర్వాయర్ ద్వారా సాగునీటి విడుదల
- అనకాపల్లి, కాకినాడ జిల్లాల 51,465 ఎకరాలకు లాభం
- ఎన్డీఏ ప్రభుత్వంలో రూ.8 కోట్లతో అభివృద్ధి పనులు
- స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి అనిత చేతుల మీదుగా జలహారతి
- 60 రోజులకు సరిపడ నీటి నిల్వ అందుబాటులో
- రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన సంకల్పం

### జగన్ బెదిరింపులు పనికిరావు: ప్రత్తిపాటి

- కూటమి విజయం ఖాయం: ప్రజల్లో స్పష్టత
- ఎన్నికలు ఆపేందుకు వైసీపీ తగవులాటలు
- రౌడీరాజ్యం వద్దు అంటున్న ప్రజలు
- ఒంటిమిట్టలో ఇంటింటి ప్రచారం
- కోదండరాముడిని దర్శించుకున్న ప్రత్తిపాటి

### టైలర్ల సంక్షేమానికి కృషి చేస్తా

- మంత్రి నారాయణ
- టైలర్లకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుంది
- టైలర్స్ కోసం కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు సహకారం అందిస్తానన్న మంత్రి
- మంత్రికి శాలువాలతో సన్మానించిన నెల్లూరు జిల్లా టైలర్స్ అసోసియేషన్ నేతలు

## చిరువ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేసిన మంత్రి నారాయణ

- గత ఎన్నికల ప్రచారంలో వీధి వ్యాపారుల జీవనశైలి కళ్లారా చూశాను
- అద్దె చెల్లించే అవసరం లేకుండా వారికి సొంత నిధులతో బండ్లు ఇచ్చాను
- ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కోటిగా నెరవేరుస్తానని మంత్రి హామీ
- నెల్లూరు సిటీని మోడల్ గా తీర్చిదిద్దుతాను
- మంచి చేస్తుంటే కొందరు విమర్శలు చేయడం దారుణం
- ఎవరు ఎన్ని చేసినా నా సంకల్పం ఆగదు మంత్రి నారాయణ వెల్లడి




**నెల్లూరు, ఆగస్టు 10(ఎల్లో సింగం):** నిరుపేదరికాన్ని నుండి వచ్చాను కాబట్టే పేదల కష్టాలు తెలుసని.. అందుకే తన సొంత నిధుల నుండి నిరుపేదలకు సహాయం అందిస్తున్నానని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.. గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది..చాలా మంది చిరు వ్యాపారులు సంపాదనలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. వారికి అండగా నిలిచేందుకు తన వంతు సాయంగా తోపుడు బండ్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్కరోజే 47 మంది పేదలకు తోపుడు బండ్లు అందజేశామని తెలిపారు.. అందులో 41 తోపుడు బండ్లు, ఐదు ఇస్త్రీ బండ్లు, ఒకరికి రిక్షా అందించినట్లు తెలిపారు.. నేను తాటాక గుడిసెలో పుట్టానని కడుపేదరికాన్ని అనుభవించాను కాబట్టే ఈ స్థాయికి వచ్చానన్నారు.. పేదల కష్టాలు తెలుసుకున్నాను కాబట్టే నా వంతు సహాయం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.. ఎన్నికల ప్రచారంలో విధి వ్యాపార జీవనం శైలి చూశానని.. అద్దెకు బండి తీసుకొని వ్యాపారాలు చేసుకొని ఇబ్బందులు పడ్డారని.. అందుకే అద్దె చెల్లించే అవసరం లేకుండా తోపుడు బండ్లు అందజేశానని మంత్రి తెలిపారు.. నిరుపేద పిల్లల కోసం విఆర్సిని అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేశామన్నారు.. దానిపైన కూడా కొందరు విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఎవరు ఎన్ని చేసినా నా సంకల్పం ఆగదని మంత్రి తెలిపారు.. వచ్చే విద్యా సంవత్సరానికి 12 హైస్కూల్‌ని వి ఆర్ సి తరహాలోని సిద్ధం చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.. సీఎం మానసపుత్రిక అయినటువంటి పీ4 కింద పేదలకు చేయూత ఇవ్వాలని నా పిల్లలు కూడా సంకల్పించారని తెలిపారు.. మాది పేదల ప్రభుత్వం అని అన్నారు.. భగత్ సింగ్ కాలనీ వాసుల శాశ్వత పట్టాలు పంపిణీ ఓ నిదర్శనమని మంత్రి నారాయణ తెలిపారు.. దశాబ్దలకల నెరవేరడంతో వారి ఆనందానికి అవధులు లేవన్నారు.. నెల్లూరు సిటీని మోడల్ సిటీగా తీర్చి దిద్దుతానని ఇచ్చిన హామీలను ఒక్కోడిగా నెరవేరుస్తామని మంత్రి తెలిపారు..ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ ,టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ,క్లస్టర్ ఇన్చార్జులు ,డివిజన్ ప్రెసిడెంట్లు ,టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు .

# తాండవ జలాశయం నుంచి సాగునీటి విడుదల



- 51,000 ఎకరాలకు జీవనాధారం
- తాండవ రిజర్వాయర్ ద్వారా సాగునీటి విడుదల
- అనకాపల్లి, కాకినాడ జిల్లాల 51,465 ఎకరాలకు లాభం
- ఎన్డీఏ ప్రభుత్వంలో రూ.8 కోట్లతో అభివృద్ధి పనులు
- స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి అనిత చేతుల మీదుగా జలహారతి
- 60 రోజులకు సరిపడ నిల్వ అందుబాటులో
- రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన సంకల్పం

**అనకాపల్లి, ఆగష్టు 10(ఎల్లో సింగం):**
జిల్లాలోని మేజర్ ప్రాజెక్టు తాండవ రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు నీటిని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి వంగలపూడి అనిత పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. అనంతరం జలహారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. నర్సీపట్నం, పాయకరావుపేట, కాకినాడ జిల్లా ప్రాంతాలకు తాండవ ప్రాజెక్టు ద్వారా పంటలకు నీరు అందుతుంది. గత ప్రభుత్వ కాలంలో తాండవను నిర్లక్ష్యం చేశారు. 7 లక్షల రూపాయలతో గేట్లు మరమ్మత్తు చేయలేకపోయారని విమర్శించారు. ఈసారి వర్షపు నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి. తాండవ జలాశయం ద్వారా సుమారు 51,465ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇందులో అనకాపల్లి జిల్లాలో 32,689 ఎకరాలకు, కాకినాడ జిల్లాలో 18,776 ఎకరాలకు నీరు సరఫరా అవుతుంది. హోం శాఖ మంత్రి అనిత ద్వారా రూ.2.10 కోట్ల విపత్తు నివారణ నిధితో 18 అభివృద్ధి పనులు చేపట్టారు. అదనంగా రూ.4.20 కోట్లతో 57పనులు మంజూరై, ఇప్పటివరకు 30 పనులు పూర్తయ్యాయి. ఆయకట్టుకు 60 రోజులకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయి. గత ఏడాది పలు పనులతో మొత్తం రూ.8 కోట్ల వ్యయంతో తాండవ ప్రాజెక్టు అభివృద్ధి జరిగింది. తాండవ జలాశయం పూర్తి సామర్థ్యం 4.96 టీఎంసీ కాగా, ప్రస్తుతం నీటి నిల్వ 2.92టీఎంసీ ఉంది. కాబట్టి నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలి. నాతవరం నుండి తాండవ జలాశయం వరకు సుమారు రూ. 8 కోట్లతో రోడ్లు భవనాల శాఖ ద్వారా త్వరలో రోడ్డు నిర్మాణం చేపడతాం" అని అన్నారు. అనతంరం హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. తాండవ ఆయకట్టుపై వేలాది మంది రైతులు ఆధారపడ్డారు. తాండవ రిజర్వాయర్ నీటివిడుదల కార్యక్రమంలో పాల్గొనడం నాకు అదృష్టం. గత ప్రభుత్వంలో తాండవ రిజర్వాయర్‌ను పట్టించుకోలేదు, గేట్ల మరమ్మతులు కూడా చేయలేదు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో రిజర్వాయర్ గేట్లను మరమ్మతు చేశారు. ఈ రిజర్వాయర్ ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. తుని, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల రైతులు దీనిపై ఆధారపడ్డారు. రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది, పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తోంది. బుడమేరు గట్టులు మరమ్మత్తు చేయకపోవడం వల్లే వరదలు వచ్చాయి" అని తెలిపారు.

# కడప-బద్వేల్ మార్గంలో కూలిన కల్వర్టు

**ప్రత్యామ్నాయ మార్గాలకు ఆదేశించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**



**కడప, ఆగస్టు 10(ఎల్లో సింగం):**
కడప–బద్వేల్ ప్రధాన రహదారిలోని లంకమల అటవీ ప్రాంతం వద్ద కల్వర్టు కూలిపోవడంతో ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం తలెత్తింది. ఈ ఘటనపై వెంటనే స్పందించిన రాష్ట్ర రోడ్లు–భవనాలు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీ సీ జనార్దన్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రయాణికులకు రవాణాలో అంతరాయం కలగకుండా, ప్రత్యామ్నాయ మార్గాన్ని తక్షణమే సిద్ధం చేయాలంటూ సంబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఆయన ఆదేశించారు.
హెవీ వెహికల్స్‌కు అనుకూలంగా ఉండేలా కొత్త మార్గాన్ని అత్యవసరంగా నిర్మించాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలంటూ స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. ఇప్పటికే ఆర్ అండ్ బి అధికారులు ప్రత్యామ్నాయ మార్గంలో జంగిల్ క్లియరెన్స్, రోడ్ లెవెలింగ్ వంటి ప్రాథమిక పనులను ప్రారంభించి పూర్తిచేసినట్టు సమాచారం. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రవాణా పునరుద్ధరణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. కల్వర్టు పూర్తిస్థాయిలో పునఃనిర్మించేందుకు నూతన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వాటిని వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలంటూ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ రహదారిపై ట్రాఫిక్‌ను మళ్లిస్తూ, శాశ్వత పరిష్కారంగా కల్వర్టు నిర్మాణానికి వేగవంతంగా కృషి కొనసాగుతోంది.

# సీఎం చంద్రబాబుకు పాలాభిషేకం

**- గౌడ కులస్తులకు బార్ కోటా**



తిరువూరు మధిర రోడ్ సెంటర్లో గౌడ కులస్తులకు 10% బార్ కోటా కేటాయించినందుకు సీఎం చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే కొలికపూడి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, గౌడ కులస్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. బీసీలకు మద్దతుగా టిడిపి ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు ఎమ్మెల్యే కొలికపూడి.

# టైలర్ల సంక్షేమానికి కృషి చేస్తా: మంత్రి నారాయణ

- టైలర్లకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుంది
- టైలర్స్ కోసం కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు సహకారం అందిస్తానన్న మంత్రి
- మంత్రికి శాలువాలతో సన్మానించిన నెల్లూరు జిల్లా టైలర్స్ అసోసియేషన్ నేతలు



**నెల్లూరు, ఆగష్టు 10(ఎల్లో సింగం):**
టైలరింగ్ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.. ఈ సందర్భంగా మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో మంత్రితో నెల్లూరు జిల్లా టైలర్స్ అసోసియేషన్ నేతలు భేటీ అయ్యారు.. టైలర్స్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు మీ సహకారం కావాలని నేతలు మంత్రికి కోరారు.. స్పందించిన మంత్రి కమ్యూనిటీ హాల్ కోసం తన వంతు సహకారం కచ్చితంగా అందిస్తానని మంత్రి నారాయణ తెలిపారు.. మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల నెల్లూరు జిల్లా టైలర్స్ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు.. అనంతరం మంత్రికి శాలువాలతో సన్మానించి చిత్రపటాన్ని బహుకరించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ .బాబు,కార్యదర్శి పి .యానాదయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు పి .మురళీ క్రిష్ణ ,సిటీ అధ్యక్షులు గులాం ఖాదర్ ,జిల్లా ట్రెజరర్ ఎస్ కే . బాబు ,జిల్లా ఉపాధ్యక్షులు వి .శీనయ్య తదితరులు ఉన్నారు.

# జగన్ బెదిరింపులు పనికిరావు: ప్రత్తిపాటి

- కూటమి విజయం ఖాయం: ప్రజల్లో స్పష్టత
- ఎన్నికలు ఆపేందుకు వైసీపీ తగవులాటలు
- రౌడీరాజ్యం వద్దు అంటున్న ప్రజలు
- ఒంటిమిట్టలో ఇంటింటి ప్రచారం
- కోదండరాముడిని దర్శించుకున్న ప్రత్తిపాటి





**ఒంటిమిట్ట, ఆగష్టు 10(ఎల్లో సింగం):**
పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో ప్రజలు ఏకపక్షంగా కూటమిఅభ్యర్థుల్నే గెలిపించడానికి సిద్ధమయ్యారనే నిజం వైసీపీకి అర్థమైందని, దాంతో ఎలాగైనా ఎన్నికలు ఆపాలన్న దురుద్దేశంతో ఆ పార్టీనేతలు వారిలో వారే తగవులాడుకుంటూ, ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజు మంత్రి ఎన్.ఎండీ. ఫరూక్, మాజీమంత్రి..ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబుతోకలిసి ప్రత్తిపాటి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ కరపత్రాలు పంచుతూ.. కూటమిప్రభుత్వ ఏడాది సుపరిపాలనను ప్రజలకు తెలియచేస్తూ నేతలు కూటమిఅభ్యర్థి అద్దలూరి ముద్దుకృష్ణారెడ్డి తరుపున ఉధృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వాన్ని కాపాడుకోవాలన్నదే ప్రజల ఆలోచన తమకు మంచిచేస్తున్న కూటమిప్రభుత్వం పక్షానే నిలవాలని ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చేశారన్న ప్రత్తిపాటి, అరాచకాలు, రౌడీయిజం. దోపిడీలు చేసే పార్టీలు మాకు వద్దని ఖరాకండిగా తేల్చిచెబుతున్నారన్నారు. మంత్రి ఫరూక్.. తాను చేపట్టిన ఇంటింటి ప్రచారంలో చంద్రబాబు నాయకత్వాన్ని ఎలా కాపాడుకోవాలనే ఆలోచనలోనే ప్రజలు ఉన్నట్టు స్పష్టంగా అర్థమైందని ప్రత్తిపాటి చెప్పారు.
జగన్ బెదిరింపు ధోరణిని ప్రజలే తప్పుపడుతున్నారు. జగన్ మాజీ ముఖ్యమంత్రిలా ఆలోచించడం లేదన్న ప్రత్తిపాటి.. తాము అధికారంలోకి వస్తే దౌర్జన్యాలు చేస్తాం.. అంతుచూస్తామని బెదిరించడం దేనికి సంకేతమో ఆయనే ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి సూచిచాంరు. జగన్ బెదిరింపు ధోరణిని ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తామని.. మా బుక్ ఎలా ఉంటుందో చూపిస్తామంటూ సమర్థవంతంగా పనిచేసే అధికారయంత్రాంగాన్ని జగన్ భయపెట్టాలని చూస్తున్నాడన్నారు. జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడేదిలేదన్న ప్రత్తిపాటి.. గతంలో ఒక్కఛాన్స్ అని నమ్మినందుకు తామెంత నష్టపోయారో ప్రజలకు బాగా అర్థమైందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. చివరి రోజు ప్రచారం పూర్తయ్యాక మాజీమంత్రి ప్రత్తిపాటి టీడీపీ శ్రేణులతో కలిసి ఒంటిమిట్టలోని ప్రముఖ కోదండరామాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ప్రత్తిపాటిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, కోదండరామ స్వామి దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలు అందించారు.

# నందిగామలో అన్నదాతల కృతజ్ఞత ట్రాక్టర్ ర్యాలీ



**- రైతుల హర్షధ్వానాలతో నందిగామ ర్యాలీ**

**- అన్నదాత సుఖీభవకు కృతజ్ఞతగా ట్రాక్టర్ ర్యాలీ**

**- చంద్రబాబు, పవన్‌కు రైతుల కృతజ్ఞత ర్యాలీ**



నందిగామ( ఎల్లోసింగం)
నందిగామ,కూటమి నేతలతో కలిసి విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా నందిగామలో ట్రాక్టర్ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగినది. స్థానిక శ్రీ సాయి అయ్యప్ప దేవాలయం వద్ద ర్యాలీని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంచనంగా ప్రారంభించారు. ప్రధాన రహదారులు మీదుగా ట్రాక్టర్ ర్యాలీ రైతన్నల హర్షద్వానాలతో పండుగ వాతావరణంలో కొనసాగింది. పెద్ద ఎత్తున రైతులు తమ ట్రాక్టర్లతో ర్యాలీలో కదం తొక్కి ఉత్సాహంగా ముందుకు సాగారు. ఈ సందర్భంగా గాంధీ సెంటర్లో సౌమ్య గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అన్నదాతలకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారని చెప్పారు. దీనిలో తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 5000, పిఎం కిసాన్ పథకంలో కేంద్ర ప్రభుత్వం రూ. 2000 జమ చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాతలకు ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. నందిగామలో గత వైయస్సార్సీపీ పాలనలో గత పాలకులు విగ్రహ రాజకీయాలు చేశారని ఆరోపించారు. ఆనాడు ఏకపక్షంగా జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులు విగ్రహాలను తొలగించారని తెలిపారు. కేవలం రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని మాత్రమే అందరికి కనిపించేలాగా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాగానే అన్ని విగ్రహాలకు సమన్యాయం చేస్తునామని హామీ ఇచ్చామని చెప్పారు. ఈ మేరకు నందిగామలో గాంధీ సెంటర్లో రోడ్డుపై ట్రాఫిక్ అడ్డంగా పెట్టిన రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని మున్సిపల్ అధికారులు తొలగించారని వివరించారు. దీనిలో ఎటువంటి రాజకీయాలకు తావు లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు,కూటమి నాయకులు, పాల్గొన్నారు.

---

# తుల సంక్షేమమే చంద్రన్న ధ్యేయం

**- అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.10వేలకోట్లు రైతు ఖాతాల్లో జమ**

**- మంచి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ను ఆశీర్వదించండి**

**- పార్టీకి కష్టపడి పనిచేసిన కార్యకర్తకు తగిన గుర్తింపు ఇస్తాం.**

**- గూనిపల్లి ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి.**


బుక్కపట్నం:10( ఎల్లోసింగం)
రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం గూనిపల్లి ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆదివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు గూనిపల్లి గ్రామానికి విచ్చేసిన మాజీ మంత్రికి టిడిపి కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ టపాసులు పేలుస్తూ డప్పు వాయిద్యాలు వాయిస్తూ అపూర్వ స్వాగతం పలికారు.భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలతో కలసి గ్రామంలో చైతన్య రథంపై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి గూనిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్ ఏలూరి శ్రీరాములు , మండల టిడిపి కన్వీనర్ మల్లి రెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులతో కలిసి ఊరేగింపుగా ప్రాథమిక సహకార సొసైటీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46 లక్షల రైతు కుటుంబాలకు సుమారు 10వేల కోట్లు రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. దేశంలోనే అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలో రూ 8700 కోట్లు తల్లి ఖాతాలో నిధులు మంజూరు చేసామని తెలిపారు. మంచి చేసిన కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీ ప్రజలు జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని సూచించారు.టీడీపీకి కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.పార్టీకి కస్టపడిన కార్యకర్తలకు ప్రభుత్వ పదవుల్లో పట్టం కడతామని తెలిపారు పనిచేయని వారిని పక్కన పెట్టి తీరుతామని హెచ్చరించారు. టిడిపి కార్యకర్తల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం రాత్రనకా పగలనక అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఈ కష్టం వచ్చినా తాను అండగా నిలుస్తూ ఆపద్బాంధువుల ఆదుకుంటున్నానని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గుర్తు చేశారు. పల్లె రఘునాథ్ రెడ్డి ప్రాణం ఉన్నంత వరకు పుట్టపర్తి ప్రజల కోసం నా తుది శ్వాస పల్లె రఘునాథ్ రెడ్డి ప్రాణం ఉన్నంత వరకు పుట్టపర్తి ప్రజల కోసం నా తుది శ్వాసఉన్నంతవరకు పనిచేస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం గూనిపల్లి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు శ్రీరాములు ,మండల కన్వీనర్ మల్లిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి గంగాధర్, సొసైటీ అధ్యక్షుడు అప్పస్వామి, చెన్నకృష్ణ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# విపిఆర్ దాతృత్వంతో.. కొండబిట్రగుంటకు కొత్త శోభ

- శోభాయమానం.. బిలకూటక్షేత్రం
- అంగరంగ వైభవంగా విపిఆర్ దంపతుల చేతులమీదుగా కోనేరుకు శంకుస్థాపన
- భక్తుల కలను సాకారం చేస్తున్న వేమిరెడ్డి దంపతులు
- కోనేరు నిర్మాణం పూర్తికి రూ.2.10 కోట్ల విరాళం
- వచ్చే ఏడాది బ్రహ్మోత్సవాలకు పూర్తి చేయాలని నిర్ణయం
- వేంకటేశ్వరస్వామికి సేవ చేయడం మా పూర్వజన్మ సుకృతం
- 1.65 కోట్లతో మహా ప్రాకార నిర్మాణానికి శంకుస్థాపన



ఆధ్యాత్మికతకు సరికొత్త రూపం ఇస్తూ.. దాతృత్వంలో ఉన్నత శిఖరాన ఉన్న వేమిరెడ్డి దంపతులు మరో గొప్ప కార్యానికి శ్రీకారం చుట్టారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారు వెలిసిన కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి కోనేరు పునరుద్ధరణకు తమవంతుగా 2.10 కోట్ల విరాళం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆధ్యాత్మికానందాల నడుమ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గారితో కలిసి ఆదివారం కోనేరు శంకుస్థాపన కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు పాల్గొని శంకుస్థాపన చేశారు. అలాగే దేవాదాయ నిధులు 1.65 కోట్లతో ఆయన మహా ప్రాకారానికి కూడా శంకుస్థాపన పూర్తి చేశారు.ముందుగా ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి గారు, ఆలయ అర్చకులు, స్థానిక ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం స్వామి, అమ్మవారిని దర్శించుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల వేదాశీర్వాదం అందుకున్నారు. పూజల అనంతరం స్వామివారి వేంచేపుగా కోనేరు ప్రాంగణానికి రాగా.. వేమిరెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సతీమణి జ్యోతి గారితో కలసి ఆలయ మహా ప్రాకారానికి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం విపిఆర్ దంపతుల దాతృత్వంలో నిర్మించనున్న కోనేరుకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆశీసులతో కోనేరు పునఃనిర్మాణానికి పూనుకోవడం పూర్వజన్మసుకృతమన్నారు. దాదాపు 2.10 కోట్లతో పుష్కరిణి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వివరించారు. స్వామివారు తమకు ఇచ్చిన దాంట్లోనే ఇదంతా చేస్తున్నామన్నారు. స్వామివారి పుష్కరిణి బాధ్యత మాకు దక్కడం అదృష్టమన్నారు. 800 ఏళ్ల చరిత్ర ఉన్న స్వామివారి ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కోనేరు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్వామివారి ఆశీసులతో రాష్ట్రం, జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, జిల్లా సమగ్రాభివృద్ధి సాధించాలని కోరారు. వచ్చే ఏడాది బ్రహ్మోత్సవాలకు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వివరించారు.ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ప్రసన్న వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవాలని పలుమార్లు అనుకున్నానని, కానీ కుదరలేదన్నారు. ఇప్పుడు కోనేరు శంకుస్థాపన సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. శంఖు చక్రాలు తిరగేసి ఉండటం స్వామివారి ప్రత్యేకత అని చెప్పారు. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి 15 కోట్ల నిధులు సాధించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. అలాగే టిటిడి తరపున వేద పాఠశాల ఏర్పాటుపై చర్చిస్తామని ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అడిగిన వెంటనే కాదనకుండా కోనేరు నిర్మాణానికి అంగీకరించిన వేమిరెడ్డి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దాతలు, ప్రభుత్వ సహకారంతో దాదాపు 15 కోట్ల నిధులతో ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. పాత కాలంలో బ్రిటిషర్లు స్వామివారి శక్తిని తగ్గించేందుకు తూర్పు దిశగా కాకుండా ఉత్తర దిశగా మెట్ల మార్గాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. అందుకే ఆ తప్పులను సరిదిద్దేందుకు ఇప్పుడు తూర్పు దిశగా మెట్లు, ప్రధాన ద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎంతోమంది దాతల సహకారంతో స్వామివారి ఆలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా టిటిడి ఆధ్వర్యంలో ఇక్కడ వేద పాఠశాల ఏర్పాటు చేయాలని టిటిడి బోర్డు మెంబర్ ప్రశాంతిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కావలి ఏఎంసీ చైర్పర్సన్ పోతుగంటి అలేఖ్య, ఆలయ ఈవో, ఇతర అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం పోయిన అహంకారం వీడని వైకాపా

- జగన్ పాలనలో దళితుల,గిరిజనుల పైన పెరిగిన దాడులు
- సతీష్ ను చంపాల్సిన అవసరం టిడిపికి లేదు
- మడకశిర ఎమ్మెల్యే ఏం ఎస్ రాజు



పులివెందుల ( ఎల్లోసింగం)

వైసీపీ అధికారం కోల్పోయినా అహంకార చర్యలు మానుకోలే దు అని,వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే దళితులపైన, గిరిజనుపైన దాడులు హత్యలు పెరిగాయి అనిపులివెందుల పులకేశి సతీశ్ రెడ్డి అని సతీష్ రెడ్డిని చంపా ల్సిన అవసరం వైసీపీకి తప్ప టిడిపికి లేదు అని మడకశిర ఎమ్మెల్యే ఏం ఎస్ రాజు అన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి నివాసంలో ఆయన కుమారుడు అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో అనిల్ రెడ్డి,దినేష్ రెడ్డి అనే కరుణాకర్ రెడ్డి అనుచరులు పవన్ అనే దళితున్ని కిడ్నాప్ చేసి బంధించి, హింసించి, వీడియో చిత్రీకరించి తండ్రికి పంపలేదా అని జగన్ అధికారంలో ఉండగా వైకాపా ఎమ్మెల్సీ డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేసు పార్సిల్ చేశారనీ,పిర్యాదు ఇస్తే రెండో కొడుకును కూడా చంపుతామ ని బెదిరించారనీ అన్నారు.దళితులను ఓటు బ్యాంక్ గా చెప్పుకునే జగన్ వారిపైనే దాడులు చేశారన్నారు.ఇదే చిత్తూరు జిల్లాలో లిక్కర్ రేట్లపై ప్రశ్నించిన వ్యక్తి శవమై తేలాడన్నారు.పులివెందులలో నాగమణి అనే దళిత మహిళలను అత్యాచారం చేసి హత్య చేస్తే పరామర్శించేందు కు వచ్చిన తనపై కేసులు పెట్టారన్నారు.మృతి చెందిన దళిత కుటుంబాన్ని పిలిపించిఅనుకూలంగా చెప్పించుకున్న సందర్భం ఇంకా మర్చిపోలేద న్నారు.ఈ రాష్ట్రంలో దళితు లు దళిత సమాజం జగన్మో హన్ రెడ్డి నిజస్వరూపం తెలుసుకోవాలన్నారు.అధికారానికి దూరంగా ఉన్న వారి అహంకారం పోలేదనీనా ఎస్టీలు నా ఎస్సీలు నా బీసీ లోని మాట్లాడే జగన్ రెడ్డి భువన కరుణాకర్ రెడ్డి ఇంట్లో జరిగిన ఘటనపై ఎందుకు నోరు మెదపడం లేదన్నారు జగన్మోహన్ రెడ్డిని శాశ్వతంగా అధికారానికి పదవికి దూరం చేస్తే ఈ రాష్ట్రం ప్రశాంతంగా ఉంటుందన్నారు.పులివెందుల పులకేశి సతీష్ రెడ్డి అనిప్రాణం మీదకు వస్తె మీసం మెలివేస్తా, చిరునవ్వుతో ఆహ్వానిస్తా అని నిన్న నా ప్రాణానికి భద్రత లేదంటు న్నారు అని పిచ్చి కుక్కలను చంపడం కోసము నారా లోకేష్ కుట్ర చేయాల్సిన అవసరం లేదన్నారు.త్వరలో వివేకా హత్య కేసులోఎంపీ జైలుకు పోతాడు, కడప పార్లమెంట్ కు నేనే పోటీ చేస్తాను అని నీవు అన్న నీమాటలు అవినాష్ రెడ్డికి తెలిసిన విషయం మీకు తెలుసా అని మద్యం కుంభ కోణం కేసులో జగన్మోహన్ రెడ్డి జైలుకు పోతాడు పులివెందుల నుంచి తప్పక నేను పోటీ చేస్తాను అని నీసన్నిహితులు దగ్గర అన్న మాటలు రికార్డుల తో సహా అవినాష్ రెడ్డికి జగన్ మోహన్ రెడ్డికి వెళ్ళాయనీవాళ్లు నిన్ను ఏమైనా చేస్తారని భయంతో మాట్లాడుతున్నా వనీ నిన్ను చంపాల్సి అవసరం వైసీపీకి తప్ప మాకు లేదు అన్నారు.బీటెక్ రవికో, లోకేష్ బాబుకు నీలాంటి పిచ్చికుక్కల గురించి, పులివెందుల పులికేసి గురించి ఆలోచించా ల్సిన అవసరం లేదన్నారు.

# జీవకోనలో పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు

## ప్రజల భద్రతకు మైలురాయి



తిరుపతి, ( ఎల్లోసింగం)

జీవకోన ప్రాంత ప్రజల భద్రత, శాంతి మరియు సురక్షిత వాతావరణం కోసం కీలకమైన నిర్ణయం తీసుకుంటూ జీవకోనలో కొత్త పోలీస్ అవుట్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ నిర్ణయం, ఎన్‌డీఏ తరపున తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలు, మరియు అధికారులు కలిసి తీసుకున్న చర్యల ఫలితంగా అమలులోకి వచ్చింది.

**జీవకోనలో భద్రత అవసరం**

ఆసియాలోనే అతిపెద్ద స్లమ్‌లలో ఒకటైన జీవకోనలో సుమారు 40 వేల ఓటర్లు నివసిస్తున్నారు. జీవనోపాధి కోసం శ్రమించే కుటుంబాలతో పాటు, కొందరు యువత అక్రమ కార్యకలాపాలకు, రాత్రివేళల్లో చట్టవిరుద్ధమైన చర్యలకు గురవుతున్నారని స్థానిక మహిళలు అనేకసార్లు తెలియజేశారు. ఈ సమస్యల పరిష్కారానికి, ఎమ్మెల్యే తొలిసారిగా పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రతిపాదించారు.

**త్వరిత చర్య –ఎస్పీ హర్షవర్ధన్ రాజు**

ఈ ప్రతిపాదనపై ఎస్పీ హర్షవర్ధన్ రాజు వెంటనే స్పందించి ఆమోదం ఇచ్చి తక్షణ చర్యలు ప్రారంభించారు. ఇటీవల ఒక సైబర్ క్రైమ్ ఘటనలో, రు.1,90,000 మోసపోయిన బాధితుని మొత్తాన్ని 24 గంటల్లో బ్లాక్ చేయించిన ఘనత కూడా ఎస్పీ దే. అత్యవసర సందర్భాల్లో మొత్తాన్ని 24 గంటల్లో బ్లాక్ చేయించిన ఘనత కూడా ఎస్పీ దే. అత్యవసర సందర్భాల్లో నిమిషాల్లో స్పందించే ఆయన కృషి ప్రజలకు విశ్వాసాన్ని కలిగిస్తోంది.

**సహకరించిన వారందరికీ ధన్యవాదాలు**

డా. పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ "ప్రజల భద్రత, చట్టపరమైన క్రమశిక్షణ కోసం ఈ అవుట్‌పోస్ట్ ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ ఏర్పాటులో ఎస్పీ, డీఎఫ్ఓ, స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, ముఖ్యంగా మహిళా సంఘాల సహకారం అమూల్యం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డీఎఫ్ఓ, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ, జీవకోన కార్పొరేటర్లు అన్న రామకృష్ణ, అన్న అనిత, అలాగే జీవకోనకు సంబంధించిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా మెగా ర్యాలీ

గుంటూరు,( ఎల్లోసింగం)

హర్ ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం (ఈనెల 11వ తేదీ) మధ్యాహ్నం 3 గంటలకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, జిఎంసి వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, జిఎంసి ఉద్యోగులు, సచివాలయ కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మెగా ర్యాలీ జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఆదేశాల మేరకు, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆజాదీ అమృతోత్సవాల్లో భాగంగా ఈ నెల 15 వరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు రంగోలి, వ్యాస రచన, వక్తృత్వం, పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా సోమవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని, నగర ప్రజలు కూడా ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# కృష్ణమ్మ తీరాన కళా ఝరి..

- నృత్య పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు
- ప్రతిభను గుర్తించి.. ప్రోత్సహించేందుకే ఈ వినూత్న చొరవ
- కళా సంపదను భావితరాలకు వారసత్వంగా అందించే ప్రయత్నం
- పర్యావరణ హిత జీవనశైలిపైనా అవగాహన పెంపొందించేందుకు మార్గం
- నగర ప్రజల మానసిక ఉల్లాసానికీ పోటీలు దోహదం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




విజయవాడ,ఎల్లో సింగం ప్రతినిధి

నగర చిన్నారులు, యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసి, గుర్తించి.. భావితరాలకు కళా సంపదను వారసత్వంగా అందించేందుకు విజయవాడ గాట్ టాలెంట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.గత ఆదివారం మొదటి కేటగిరీలో ఆరేళ్లలోపు చిన్నారుల నృత్య పోటీలు జరగ్గా.. ఈ ఆదివారం హరిత బెరం పార్కులో రెండో కేటగిరీలో ఏడు నుంచి పదేళ్ల వరకు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఉల్లాసంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విజయవాడ అంటేనే కళలకు నిలయమని.. ఈ కళా సంపద కనుమరుగు కాకుండా ఉండేందుకు, చిన్నారులు, యువతను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు, ఆరు రోజుల పాటు అలసిన మనసుల్లో కొత్త ఉత్తేజం నింపేందుకు ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ పోటీలు దోహదం చేస్తున్నాయని.. ఈ చొరవ మున్ముందు కూడా కొనసాగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

**సామాజిక చైతన్యానికీ మార్గం**

కళా ప్రదర్శనలు ద్వారా ప్రజల్లో వివిధ అంశాలపై సామాజిక చైతన్యం తీసుకొచ్చేందుకూ వీలవుతుందని.. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పర్యావరణహిత మార్గాలు వంటివాటిపై ఈ ప్రదర్శనల ద్వారా అవగాహన పెంపొందిస్తున్నట్లు తెలిపారు. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర సాకారానికి పర్యావరణ పరిరక్షణ కీలకమని.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి చెక్ పెట్టి.. స్వచ్ఛతా మార్గంలో ప్రజలు పయనించేలా ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే అయిన విజయవాడను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు, రోల్ మోడల్‌గా నిలిపేందుకు జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ.. వివిధ భాగస్వామ్య పక్షాల సహాయంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. పర్యాటకంగా కూడా అభివృద్ధి సాధించేందుకు ఇలాంటి వినూత్నకార్యక్రమాలను కొనసాగించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వచ్చే ఆదివారం 11–15 ఏళ్ల కేటగిరీలో నృత్య పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, పెద్దసంఖ్యలో చిన్నారులు, తల్లిదండ్రులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో నిర్మించిన వంతెన ఏడాదిలోనే చిత్తు!

## - 42 గ్రామాల రాకపోకలకు బ్రేక్


రంపచోడవరం రూరల్, ఆగస్టు 10: ( ఎల్లోసింగం)

అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం వి ఆర్ పురం మండలం ఉమ్మడివరం, అన్నవరం గ్రామాల సరిహద్దు వాగు నిన్నటి రాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగు ఉధృతంగా రావడంతో వంతెన కుప్పకూలినది. ఈ వంతెన వైసీపీ గవర్నమెంట్ లో నిర్మించి సుమారు సంవత్సరం పూర్తయినది దీనిపై సుమారు 42 గ్రామాల ప్రజలు రాకపోకలు జరుగుతాయని గ్రామస్తులు తెలిపారు. దీనికి కారణం అప్పుడు ఇంజనీర్లు తప్పుడు ఎస్టిమేషన్ వేసి తూరలు వేయడం వలన దానికి తోడు నాణ్యత లోపం వలన వంతెన కొట్టు పోయిందని, అదే వంతెన సపట కట్టి వంతెన నిర్మిస్తే బాగుండునని గ్రామస్తులు తెలియజేసినారు. దీనిపై ఇప్పుడున్న ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని 42 గ్రామాల ప్రజలకు అంతరాయం కలవకుండా యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తారని గ్రామస్తులందరూ తెలియజేసుకుంటున్నాము



## నేడు పనపాకంలో సుపరిపాలనలో తొలి అడుగు

చంద్రగిరి, ఎల్లో సింగం




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటలకు పనపాకం గ్రామంలో నిర్వహించనున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎ. బాలకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో ఫలితాలు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యఅతిథిగా హాజరై ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు చంద్రగిరిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఎమ్మెల్యే పులివర్తి నాని "రీజినల్ కోడింగ్ సెంటర్" ను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## భూములు కోల్పోయిన గిరిజనులకు న్యాయం చేయాలి

## - ఆదివాసి అధ్యక్షులు వెదుళ్ళ లచ్చిరెడ్డి

రంపచోడవరం రూరల్, ఆగస్టు 10 (ఎల్లో సింగం ప్రతినిధి)

పోలవరం ముంపులో దేవీపట్నం మండలం గుబ్బలం పాలెం గ్రామములో భూములు కోల్పోయిన గిరిజన కుటుంబాలకు న్యాయం చేయ్యాలని అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం జిల్లా ఆదివాసీ సంఘం అధ్యక్షులు వెదుళ్ళ లచ్చిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వంలో ఇష్టాను రాజ్యాంగ ఈ దళారులు రెచ్చిపోయారని, భూనష్టపరిహారం కోల్పోయిన అమాయక గిరిజనుల బ్రతుకులు ఆగమ్య గోచరముగా ఉన్నాయని ఈ భూ కుంభకోణాలలో తప్పుడు ఢీ పట్టాలు తయారుచేసి, ఈ పట్టాలన్నీ 2020, 2021 మధ్యకాలంలో తయారైనట్టు ఫోర్జరీ డీ పట్టాలు తయారుచేసి అమాయక గిరిజనుల పేరు మీద ఖాళీ చెక్కులను అమాయక గిరిజనుల పేరు మీద ఖాళీ చెక్కులను తీసుకుని మోసం చేశారిని లచ్చిరెడ్డి పెర్కొన్నారు. కర్త, కర్మ,క్రియగా వ్యవహరించిన దళారులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని స్థానిక ఎమ్మెల్యే చొరవతో గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.



## రూరల్ మండలంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

రాజమహేంద్రవరం, ఎల్లో సింగం ప్రతినిధి




జిల్లా కలెక్టర్ ఆదేశాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించినమార్గ దర్శకాలు మేరకు, రాజమండ్రి డివిజన్ పరిధిలో హర్ ఘర్‌తిరంగా కార్యక్రమం చేపట్టడం జరుగుతోం దని ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ తెలిపారు. ఆదివారం, రాజమండ్రి రూరల్ మండలంలో మండల స్థాయి హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు 15న జరగబోయే 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆగస్టు 2 నుంచి 15 వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ప్రతి ఇంటి పై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసిల్దార్ శ్రీనివాస్, ఇంచార్జి ఎంపిడివో సునీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## సోమల మండల రాయల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

తిరుపతి, ఎల్లో సింగం ప్రతినిధి

సోమల మండల రాయల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు హరిప్రసాద్ కి పుష్పగుచ్ఛం, గజమాల, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

## ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

- క్రీడలు మానసిక శారీరక అభివృద్ధికి చాలా ముఖ్యం,
- రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలి,
- జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి







శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 10
యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని వాటి ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని, క్రీడల వల్ల మానసిక ప్రశాంతతో పాటు ఉల్లాసం కూడా లభిస్తుందని శృంగవరపుకోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు, ఆదివారం లక్కవరపుకోట మండల కేంద్రంలో గల ఏపీ మోడల్ స్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ క్రీడల పై మొక్కువ చూపాలని దాని ద్వారా విద్యుతొ పాటు మానసిక ఉల్లాసం శరీర దురదత్వం రాబోయే భవిష్యత్ రోజుల్లో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటాయని అన్నారు క్రీడల్లో రాబోయే భవిష్యత్ రోజుల్లో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటాయని అన్నారు క్రీడల్లో విజయం సాధించి జిల్లా రాష్ట్రస్థాయిలో కూడా శృంగవరపుకోట నియోజకవర్గం పేరును నలువైపులా ప్రతి ఒక్కరూ చెప్పుకునేటట్టు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, డైరెక్టర్ పుట్టా శ్రీనివాసరావు,మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాధ్ రాజేష్ మరియు కూటమి పార్టీలు కూటమి పార్టీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో ఘనంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలు

## టీడీపీ నేత డిష్ నాగరాజు ఆధ్వర్యంలో 600మంది మహిళలకు చీరలు పంపిణీ

### ముఖ్య అతిథిగా హాజరై చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి శ్రీలక్ష్మి





అనంతపురం (ఎల్లో సింగం ప్రతినిధి):
అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నారాయణపురం పంచాయతీలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సతీమణి శ్రీలక్ష్మిఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సతీమణి శ్రీలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నారాయణపురం లోని తపోవనం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే సతీమణి శ్రీలక్ష్మికి టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. నారాయణపురం పంచాయతీలోని దాదాపు 600 మంది మహిళలకు ఈ చీరలను ఎమ్మెల్యే సతీమణి శ్రీలక్ష్మి అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంత ఆనందంగా ఇచ్చిందని ఈ సందర్భంగా దగ్గుపాటి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామలక్ష్మి, రఘు,ఓబులపతి, శారదా,వెంకట్రాముడు, వడ్డే హరి, మంద రమేష్, ఈశ్వరయ్య, భాగ్యరాజ్, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఖజానా అధికారికి ఘన సత్కారం



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....
బొబ్బిలి ఉపఖజానాధి కారి పి వి పద్మనాభం దంపతులను స్థానిక సెయింట్ ఆంద్రూస్ లుదరన్ చర్చ్ సభ్యులు, డెలిగేట్ జె సి రాజు లు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఆదివారం ఎస్టీవో పద్మనాభం దంపతులు ఆదివారం ఆరాధన లో పాల్గొని పాస్టర్ రెవ రెండ్ జాన్ విక్టర్ దీవెన లు తీసుకున్నారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ పద్మనా భం వృత్తి యెడల నిబద్ధ త చాటుకుంటూనే సా మాజిక బాధ్యతగా అనే క సామాజిక సేవా కార్య క్రమాలు,ఆత్యాత్మిక కార్యక్రమాలు చేపడుతు న్నారని అన్నారు. గోవు ల సంరక్షణ,పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహా లను పంపిణి , పేదలకు ఆహారం,దుస్తులు సమ కూర్చడం, మొక్కలు నాటి పరిరక్షించటం, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అ న్నారు. రోటరీ సభ్యుని గా సమాజానికి సేవలు అందించటం అభినంద నీయమని తెలియజే స్తూ వారిని దుస్సాలు వాతో సత్కరించారు. ఈ సమావేశంలో పి వి ఏ మెర్సీ బాయ్ వజ్రకుమారి తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలికి శుభాకాంక్షలు తెలియజేసిన

### తూ. గో. జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షులు బత్తిన



దేవిపట్నం ఆగష్టు 10(ఎల్లో సింగం ప్రతినిధి):
తూర్పుగోదావరి జిల్లా మహిళా సమైక్యకు నూతన అధ్యక్షురాలుగా నియమించబడిన కందికట్ల అరుణ కుమారిని తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ చైర్మన్ బత్తిన రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండల కేంద్రం లోని శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ గారి కార్యాలయంలో జిల్లా మహిళాసమాఖ్య అధ్యక్షురాలు కందికట్ల అరుణ కుమారిని తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షులు బత్తిన రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేషి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బత్తిన రామకృష్ణ మాట్లాడుతూ నూతన తూర్పుగోదావరి జిల్లాలో 18 మండలాలకు సుమారు 865 గ్రామ సంఘాలు ఉన్నాయని ఆ గ్రామ సంఘాల్లో ఉన్న ప్రతి మహిళకు ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి అరుణకుమారి లాంటి మహిళను అధ్యక్షురాలుగా ఉండడం శుభపరిణామం అని అన్నారు. రాజానగరం నియోజకవర్గ సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన కందికట్ల అరుణ కుమారిని తూర్పుగోదావరి జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలుగా ఎన్నిక చేసిన శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ గారి విజనరికి నిదర్శనం అని తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షులు బత్తిన రామకృష్ణ అన్నారు.

## వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే ముత్తుముల



కంబం, ఆగష్టు 10(ఎల్లో సింగం):
గిద్దలూరు నియోజకవర్గం, కంబం మండలం తురిమెల్ల గ్రామానికి చెందిన వికలాంగులు షేక్ దస్తగిరి (వయసు 60 సంవత్సరాలు), మామిళ్ళ కోటయ్య (వయసు 65 సంవత్సరాలు) వారికి ట్రై సైకిళ్లను గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పార్టీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వికలాంగులు సులభంగా సంచరించేందుకు, స్వయం ఆధారంగా జీవించేందుకు వీలుగా ట్రై సైకిళ్లను అందజేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది వికలాంగులకు సహాయం అందించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రా రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేత్రదానానికి ముందుకొచ్చి.. స్ఫూర్తిగా నిలిచిన ఎమ్మెల్యే దగ్గుపాటి

- తన పుట్టినరోజున నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యే
- ఈ పదవి ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టిన భిక్ష
- ఆయనతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడిఉంటా
- అర్బన్ నియోజకవర్గంలో ఘనంగా ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు
- ఆలయాల్లో పూజలు, సేవా కార్యక్రమాలతో అభిమానం చాటుకున్న కార్యకర్తలు





**అనంతపురం(ఎల్లో సింగం ప్రతినిధి):**
అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన జన్మదినం సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. తన మరణానంతరం తన నేత్రాలను దానం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇవాళ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు భారీ స్థాయిలో నిర్వహించారు. 50 డివిజన్లు, 4 పంచాయతీలలో ఆయన జన్మదినం సందర్భంగాసేవాకార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా దగ్గుపాటి నివాసంలో ఉదయం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆయన రైల్వే స్టేషన్ మార్గంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, కోర్టు రోడ్డులో ఉన్న శ్రీ వరదాంజినేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన కుమార్తె ఆశ్రిత రోగులకు వారుబంధువులకు, అన్నదానం, పాలు బ్రెడ్డు పంపిణీ చేశారు. నారాయణపురంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనాథాశ్రమంలో వస్త్ర దానం, స్కూల్ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేశారు. కొంతమంది పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకు అంతా మంచి జరగాలని పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కోర్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్బన్ టీడీపీ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో ఎమ్మెల్యే జన్మదిన అనంతరం అర్బన్ టీడీపీ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. టిడిపి నాయకులు పళ్ళతో ఏర్పాటు చేసిన భారీ గజమాలతో ఎమ్మెల్యే దగ్గుపాటిని సన్మానించారు. భారీ కేక్ ను కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా జై దగ్గుపాటి అన్న నినాదాలతో మారుమ్రోగించారు. పార్టీ కార్యాలయం వద్ద రెడ్ క్రాస్ తో పాటు ఆలంబన జనార్ధన్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించారు. ముందుగా తన నేత్రాలను దానం చేసి.. ఎమ్మెల్యే దగ్గుపాటి స్ఫూర్తిగా నిలిచారు. ఎమ్మెల్యే తోపాటు వారి సతీమణి శ్రీలక్ష్మి, కుమార్తె అశ్రితలు నేత్రదానం అందించారు. మనం చనిపోయిన తర్వాత మనకు వెలుగునిచ్చే విధంగా దేవుడు మంచి అవకాశం ఇచ్చారని..ప్రతి ఒక్కరూ నేత్రాలను దానం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు తనకు వచ్చిన ఈ ఎమ్మెల్యే పదవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టిన భిక్ష అని అన్నారు. తనకున్న ఈ స్థాయికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎప్పటికీ వారికి రుణపడి ఉంటానన్నారు. నన్ను నమ్మి ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన అనంతపురం ప్రజలకు శక్తి ఉన్నంతవరకు పనిచేస్తానన్నారు. నాలుగేళ్లలో అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, దగ్గుపాటి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్ఎంసి చైర్మన్ చుప్పల రాజశేఖర్ రెడ్డి మరియు జనసేన పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు





**రంపచోడవరం ఆగస్టు 10 (ఎల్లో సింగం ప్రతినిధి):**
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం జనసేనపార్టీ సీనియర్ నాయకులు మరియూ ఆశ్రమ పాఠశాల ఎస్ ఎం సి చైర్మన్ ఆధ్వర్యంలో బొర్నగూడెం,ముసురుమిల్లి ఆశ్రమ పాఠశాలలోఆదివారం విద్యార్థులు జ్వరల బారిన పడటం ద్వారా ఇబ్బందులు పడుతున్నారని చుప్పల రాజశేఖర్ రెడ్డి రాజమహేంద్రవరం నుండి రాయల్ ఆస్పత్రి డాక్టర్ శివ గారు దీపక్ పెయిన్ మేనేజ్మెంట్,ప్రజ్ఞ జనరల్ హాస్పిటల్ డా.దీపక్ గారిని కలిసి విద్యార్థులకు పరిస్థితిని చుట్టుపక్కల పరిస్థితులను వివరించగా సానుకూలంగా స్పందించి ఆదివారం ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు50 మంది స్కూల్ విద్యార్థులకు 100 మంది చుట్టుపక్కల గ్రామాల పేషెంట్లకు మొత్తం150 మంది పైనే ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. బయటనుంచి వచ్చే ప్రజలకు రంపచోడవరం నుంచి బోర్నగూడెం వరకు ఉచిత ఆటో సర్వీసును అందించామని బొర్నగుడెం ఆశ్రమ పాఠశాల %ూవీజ% చైర్మన్ చుప్పల రాజశేఖర్ రెడ్డి తెలియచేసారు...

## ఏఎంసి డైరెక్టర్ బాబురావుకు అభినందన





**హనుమాన్ జంక్షన్ : (ఎల్లో సింగం ప్రతినిధి):**
గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులుగా నియమితులైన మున్నంగి శేషగిరిరావు( బాబురావు)ను పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అభినందించారు. కాకులపాడు ఛానల్ డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ నేతృత్వంలో ఆదివారం ఉదయం పెరికిడులోని రైస్ మిల్ లో జరిగిన కార్యక్రమంలో బాబూరావు కు శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి అభినందించారు. అనంతరం కేకు కోసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ గన్నవరం మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మరింత సేవ చేయాలని సూచించారు. గ్రామాల్లోని డొంక రోడ్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని బాబురావు కోరారు. గ్రామాల్లోని డొంక రోడ్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని బాబురావు కోరారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు డైరెక్టర్గా అవకాశం కల్పించిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలిపారు. యార్లగడ్డ ఆశయాల మేరకు పనిచేసి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా బాబురావు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో దంటగుంట్ల సర్పంచ్ యజ్ఞవరపు రంగారావు, కాకులపాడు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ యజ్ఞవరపు శ్రీనివాసరావు, కానుమోలు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్దన్నె దుర్గారావు, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు వేగిరెడ్డి పాపారావు, టీడీపీ నాయకులు జాస్తి భూపతి, సూర్యప్రకాష్, కాకులపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుబోయిన బీరయ్య, రంగయ్య అప్పారావుపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధోనె రాము, కాకులపాడు ఛానల్ నీటి సంఘం ఉపాధ్యక్షులు అట్లూరి సత్తిబాబు, లింగం పిచ్చేశ్వరరావు, కొత్తూరు ఆంజనేయులు, కాళీ రమేష్, పొట్లూరి జగన్, చీకటి రాము తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్ట్ నాయకులు అట్లూరి రాజశేఖర్, నల్లగంచు రామకృష్ణ, పరుచూరి రామకృష్ణ బాబురావుకు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

## సీఎం ఆర్ ఎఫ్ ఓ ఆర్థిక భరోసా నిమ్మక

**సీతంపేట ఆగస్ట్ 10(ఎల్లో సింగం)**
పాలకొండ మండలం పణుకువలస గ్రామానికి చెందిన పొట్నూరు కూర్మారావు కు ఆదివారం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కూటమి నేతలతో కలిసి సీఎం సహాయ నిధి 2 లక్షలచెక్కుని అందజేశారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ పాలకొండ నియోజకవర్గంలోని ప్రజలకు ఆర్థికసహాయం అందించడంల ప్రభుత్వం చూపిస్తున్న నిబద్ధతకునిదర్శనంగా నిలిచింది. సీఎం సహాయనిధి పథకం ద్వారా, ఆర్థిక ఇబ్బందుల్లోఉన్న వ్యక్తులకు వైద్యం, విద్య మరియుఇతర అత్యవసర అవసరాల కోసం ఆర్థికసహాయం అందించబడుతుంది .ఈసందర్భంగా నిమ్మకజయకృష్ణ అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు ఒకవరం వంటిది. ఈపథకం ద్వారానియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు సహాయం అందించడంద్వారా వారి జీవన ప్రమాణాలను



మెరుగుపరచడమే మా లక్ష్యం అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులుపాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బీసీలకు అనేక రకాల సంక్షేమ పథకాలు



కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని బీసీలకు అనేక రకాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ఈరోజు స్థానిక శాసనసభ్యులు బోడే ప్రసాద్ ఆదేశాల మేరకు కంకిపాడు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వీరంకి పవన మూర్తి మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు చిటురు నాగేశ్వరరావు కులగీత కార్మిక సంఘం నాయకులు కొండవీటి శివయ్య నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫ్ ర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతా గోపీచంద్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మికులు మోకులు ప్రదర్శించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల ఆత్మ అభిమానాన్ని, ఆత్మ గౌరవాన్ని కాపాడే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని, బీసీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి బాటలో నడిపించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34% రిజర్వేషన్ కల్పించడం ద్వారా తొలిసారిగ రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకె దక్కిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి రుణాలు ఇచ్చి బిసి ల ఆర్థిక ఎదుగుదలకు దోహద పడ్డారన్నారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా చేనేతలకు 200,500 యూనిట్లు ఉచిత కరెంట్ అమలు చేశారని, నాయి బ్రాహ్మణుల సెలూన్లకు 150 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేశారని, దేవాలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మణులకు గౌరవ వేతనం 25వేలకు పెంచారని, దేవాలయ కమిటీల్లో నాయి బ్రాహ్మణునికి తప్పనిసరిగా చోటు కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారని, కల్లుగీత కులాలకు మద్యం షాపుల్లో 10 శాతం షాపులు కేటాయించారని, 10% బారుషాపుల్లో 50% సబ్సిడీ ఫీజు తో అవకాశం కల్పించారని, కల్లుగీత పై ఆధారపడిన కార్మికులకు నీరా కార్పొరేషన్ ఏర్పాటు చేసి, త్వరలోనే నిర్దిష్టమైన విధివిధానాలు తీసుకువస్తారని, బీసీలకు అండ.. తెలుగుదేశం పార్టీ జెండా అనే నినాదంతో ఎన్నికల సమయంలో 50 సంవత్సరాలు దాటిన వారికి 4000 రూపాయలు పెన్షన్ అమలు చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలకు 34 శాతం రిజర్వేషన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుందని తెలిపారు.గత జగన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో బీసీల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, బీసీలకు అందవలసిన 75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించారని, బీసీలు అనుభవిస్తున్న 34% రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించి, తద్వారా సుమారు 16,800 మంది బీసీలను రాజకీయ పదవులకు దూరం చేశారని, కుల కార్పొరేషన్ లను జగన్ రెడ్డి నిర్వీర్యం చేశాడు అన్నారు. చంద్రబాబు నాయుడు , తెలుగుదేశం పార్టీకి బీసీలు కుల కార్పొరేషన్ లను జగన్ రెడ్డి నిర్వీర్యం చేశాడు అన్నారు. చంద్రబాబు నాయుడు , తెలుగుదేశం పార్టీకి బీసీలువెన్నుముకగా పనిచేస్తారని, బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రోత్సహించాలంటే అది ఒక్క చంద్రబాబు సాధ్యం అన్నారు. పీత గోపీచంద్ మాట్లాడుతూ జగన్ రెడ్డి, వైసీపీ నాయకుల మాయమాటలు నమ్మవద్దని,బిసి లు జగన్ రెడ్డి ని నమ్మి ఒక్కసారి అధికార మిచ్చినందుకే బీసీలపై దాడులు, అక్రమ కేసులు పెట్టి వేధించాడని, నిధులు-విధులు లేని పదవులు ఇచ్చి బీసీలను అవమానపరిచాడని, జగన్ రెడ్డి బీసీ ద్రోహి అన్నారు. చంద్రబాబు , కూటమి ప్రభుత్వం పాలనలో బీసీలకు న్యాయం జరుగుతుందని, బీసీలు ఆనందంగా ఉండటానికి, ఆర్థికంగా ఎదగడానికి చంద్రబాబు నిరంతరం శ్రమిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేవినేని రాజా,అన్నే ధనరామ కోటేశ్వరరావు, కొండా ప్రవీణ్ బొర్రా వెంకట్, తాడిశెట్టి వీరాస్వామి, ఈడే అంజిబాబు, వీరంకి పవన్ మూర్తి, సింగం సుబ్రహ్మణ్యం, పామర్తి మోహన్రావు, జంపాని చిన్న, తాడిశెట్టి ప్రసాద్, ఈడే శ్రీనివాసరావు ఆకునూరి సుబ్బారావు, సిరిగిరి మధు, మల్లంపల్లి కళ్యాణి, అన్నవరపు శివపార్వతి ఈడ కోటేశ్వరరావు ఈడ గంగారాజు రంజిత్ శ్రీకాంత్ రామారావు జల్లే కోటేశ్వరరావు ఏనుగుల జయప్రకాష్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించిన నరేష్




**కుప్పం ఆగస్టు 9/ఎల్లో సింగం**

జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా పిఠాపురంలో వెయ్యిమంది వితంతువులకు చీరలు పంపిణీ కార్యక్రమం స్ఫూర్తితో కుప్పం నియోజకవర్గం జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ నరేష్ 25 మంది వితంతువులకు చీరలు మరియు స్వీట్ బాక్స్ కుప్పం జనసేన పార్టీ కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది రాఖీ పౌర్ణమి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ పేదలకు చేయూత అందించే గొప్ప మానవతావాది జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగుజాడలలో నడవడం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని తెలియచేశారు ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు నవనీత వరలక్ష్మీ దివ్య కస్తూరీ సరసమ్మ నాయకులు కార్యకర్తలు పాల్గొనారు

## “ సుపరిపాలనలో తొలి అడుగు’



**నాదెళ్ల వారిపాలెం , నడకుదురు ఎల్లో సింగం న్యూస్**

చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో “ సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమం నాదెళ్లవారిపాలెం, నడకుదురు 50 51 బూత్ నందు జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాల అమలు తీరు గురించి , ప్రభుత్వం ప్రవేశపడుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల శివ, గ్రామ టిడిపి అధ్యక్షుడు మాతంగి వేణు, %ూూజూ% బ్యాంక్ చైర్మన్ పెద్ద బోయిన హరినాథ్, బూత్ ఇంచార్జ్ జంపన శివరాం ప్రసాద్ , సమ్మెటి నరేష్, తాత అజయ్, జంపన సాయి జంపన అజయ్ తదితరులు పాల్గొన్నారు

## ధన్బాద్ గ్రామ పోచమ్మ తల్లికి శ్రావణ మాస బోనాలు





**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 10 ఎల్లో సింగం ప్రతినిధి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చుంచుపల్లి మండలం,ధన్బాద్ గ్రామపంచాయతీలో గ్రామ పొలిమేరలో స్వయంభుగా కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లికి ధన్బాద్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో డోలు, డప్పుల వాయిద్యాలతో మేళ తాళాలతో, ఎంతో ఘనంగా వివిధ రకాల ప్రసాదాలతో అమ్మవారికి వాయినాలు ఇచ్చి ప్రతి ఇంటిని అష్టైశ్వర్యాలతో సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండేలా మమ్ములను దీవించమని కోరారు. మహిళలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికీ మేకను బలిగా సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ధన్బాద్ గ్రామఆయురారోగ్యాలతో చల్లగా ఉండేలా మమ్ములను దీవించమని కోరారు. మహిళలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికీ మేకను బలిగా సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ధన్బాద్ గ్రామ పెద్దలు కీర్తి రవీందర్,నాగేష్, సరయ్య,సీతారాములు, రచ్చ రవి, బంటి, సరేల సాయి, కడలి శ్రీనివాస్, నరేష్, శ్రీరాములు, రాము, నగేష్, జార్జి, ఈశ్వర్, నాగ,సౌజన్య, నాగలక్ష్మి,పద్మ, శివ శృతి నాయక్, తులసి, శ్రీదేవి నాయక్, కీర్తి రాజ్యలక్ష్మి, అశ్విని, సుజాత, శ్రీదేవి, భవ్య, తులసమ్మ, తార, తరుణి, మౌనశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ‘శ్రీ లక్కీ కేర్’ క్లినిక్ ప్రారంభం



**విజయవాడ, ఎల్లో సింగం న్యూస్**

నగరంలో ‘శ్రీ లక్కీ కేర్’ ఫిజియోథెరఫీ రీహాబిలిటేషన్ క్లినిక్ ప్రారంభమైంది. ఆది వారం బందరు రోడ్డులోని విజయ కృష్ణా సూపర్బజార్ కాంప్లెక్స్నందు ‘శ్రీ లక్కీ కేర్’ ఫిజియోథెరఫీ %డ% రీహాబిలిటేషన్ క్లినిక్ను ముఖ్య అతిధులుగా హాజరైన పూర్ణా హార్ట్ ఇనిస్టిట్యూట్ ఎండి పి.పూర్ణానంద్ చేతుల మీదుగా ప్రారంభించబడిరదిదిఈ కార్యక్రమంలో డాక్టర్లు, నగర ప్రముఖులు, శ్రేయోభిలాషులు, తండ్రి కె.సత్యనారాయణ, తల్లి వరలక్ష్మీ, సోదరి లీల వెంకటనాగలక్ష్మీ, బావ అనిల్, మేనకోడలు, మేనల్లుడు తదితర కుటుంబ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానం 37వ బోనాల సంబర మహోత్సవం

**విజయవాడ, (ఎల్లో సింగం)**

సెంట్రల్ నియోజకవర్గంలోని 26వ డివిజన్ చుట్టుకుంట శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానం 37వ బోనాల సంబర మహోత్సవం గుడి నందు ఆదివారం అంగరంగ వైభవంగా వేదమంత్రాల సాక్షిగా జరుపుకోవడం జరిగింది. ఈ వేడుకలు భక్తుల కోలాహలంతో, మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి, ముత్యాలమ్మ తల్లికి భక్తులు బోనాలు సమర్పించి మాత అనుగ్రహం పొందారు. పట్టు వస్త్రాలు, పూలమాలలతో అమ్మవారిని అలంకరించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. గుడి ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్దార్థ, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, ప్రముఖ న్యాయవాది బొండా రవితేజ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వీరితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పలువురు ప్రముఖులు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉండాలని ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. బోనాల ఉత్సవాలు మన సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడతాయని, ఇటువంటి పండుగలను అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరపున దేవాలయాల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. దేవాలయ కమిటీ సభ్యులు చాలా మంచి కార్యక్రమం నిర్వహించారని, వారి సేవలను అభినందించారు. ప్రెసిడెంట్ బీసం రాములు, వైస్ ప్రెసిడెంట్ తోట పాండు, సెక్రెటరీ చింతమంతుల శ్రీనివాసు, హరి, శివయ్య, సోమయ్య మరియు ఇతర కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం విజయవంతం



కావడానికి శ్రమించారు. వీరి కృషిని అందరూ ప్రశంసించారు. భక్తులకు అన్ని వసతులు కల్పించడంలో కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ బోనాల ఉత్సవాలు ప్రతి ఏటా ఇదే విధంగా అంగరంగ వైభవంగా జరుపుకుంటామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి, 26 డివిజన్ల క్లస్టర్ ఇన్ చార్జ్ వల్లభనేని సతీష్, డివిజన్ ప్రెసిడెంట్ తోట పాండు, సెక్రటరీ కారంపూడి సత్య, ఆలయ కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యం
## అనాదులైన ముగ్గురు ఆడపిల్లలు

**రంపచోడవరం రూరల్, (ఎల్లో సింగం)**

అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం దామనపల్లి గ్రామానికి చెందిన పండ సింధు నిండు గర్భిణీ తో గత నెల 18వ తేదీన ప్రసవం కోసం రంపచోడవరం ఏరియా హాస్పిటల్ కి వెళ్లిన విషయం తెలిసిందే. సుమారు 15 రోజులు రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు డెలివరీ నిమిత్తం జాయిన్ అవ్వగా ఆగస్టు 5వ తారీఖు నైట్ అతి కష్టం మీద మగ పిల్లవాడికి జన్మనిస్తూ తల్లి పండా సింధు ఆరోగ్యం విసమించడంతో మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ హాస్పటల్ కి తరలించినారు కానీ చికిత్స పొందుతూ ఆగస్టు 6వ తారీఖున మృతి చెందడం జరిగిందని పుట్టిన బిడ్డ కూడా మరణించాడని వైద్యులు ధ్రువీకరించినారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే నా కూతురు పండా సింధు చనిపోయిందని ఆమె తల్లి రాజమ్మ కన్నీరు మున్నీరుగా విలపించింది నాకు పెద్ద వయసు ఆరోగ్యం బాగోదని కొడుకు తాగుబోతు అని ముగ్గురు ఆడపిల్లలు అనాథలుగా మిగిలారని సరి అయిన టైంలో వైద్యం అందిఉంటే నా ముగ్గురు మనవరాలు అనాధలుగా ఉండేవారు కాదని ఆ ముగ్గురు చిన్నారులు అమ్మ తమ్ముడిని తీసుకొని వస్తుందని బుడి,బుడి మాటలతో ఆ చిన్నారులు ఎదురు చూసేవారని, పెద్ద పాప మల్లికా శేఖర్ (9) మూడవ తరగతి, రెండవ పాప కృష్ణ మాణిక్య (7) ఒకటవ తరగతి చదువుతుండగా, మూడవ పాప అరుణ జానకి(4) అంగనవాడి బడికి వెళుతుంది ఆ ముగ్గురు చిన్నారులుఅమ్మమ్మ రాజమ్మ దగ్గరే ఉన్నారు. కానీ గతంలో పనిచేసిన సూపర్డెంట్ కే.లక్ష్మీ ఉండగా




హాస్పటల్లో ఇన్ని మరణాలు జరగలేదని హాస్పటల్ ఉద్యోగస్తులు అందరూ కరెక్ట్ టయానికి వచ్చే వారిని అక్కడ కొంతమంది పేషెంట్లు తెలియజేసినారు. తల్లిని కోల్పోయిన ముగ్గురు ఆడపిల్లలకు సరైన న్యాయం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ మరియు స్థానిక ఎమ్మెల్యే ఈ ముగ్గురు చిన్నారులకు న్యాయం చేయాలని ప్రభుత్వం నుండి వచ్చే 4, వేల రూపాయల పెన్షన్ నెల నెల మందులు ఖర్చు పోగా మిగిలిన డబ్బులతో గంజి కాసుకుని జీవిస్తున్నావని తల్లి బ్రతికి ఉంటే కూలీ నాలి పని చేసుకుని పిల్లలను పెంచుకునేదని సింధు తల్లి రాజమ్మ కన్నీరు కారుస్తూ ఆవేదనకు గురైంది. దీనిపై ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి చిన్నారులకు మానవత దృక్పథంతో న్యాయం చేస్తారని కోరుకుంటున్నాను.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ
## -జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, (ఎల్లో సింగం)**



ఈ నెల 11వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను %వీవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## రెండు పాఠశాలల్లో సమగ్ర జ్వరం సర్వే



**విజయవాడ, (ఎల్లో సింగం)**

ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం మండలంలోని రంగాపురం, విసన్న పేట మండలంలోని నరసాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో జ్వరం కేసుల సమాచారం అందిన వెంటనే, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (%ణవీనూ%), ఎన్టీఆర్ మరియు స్థానిక వైద్య అధికారుల సహకారంతో వెంటనే తగు చర్యలు చేపట్టబడినాయి. రెండు పాఠశాలల్లో సమగ్ర జ్వరం సర్వే నిర్వహించబడింది. నర్సాపురం గురుకులంలో గత వారం నుండి సాధారణ జ్వరాలు 1%-%2 కేసులు మాత్రమే గుర్తించబడ్డాయి. రంగాపురం గురుకులంలో ఎక్కడా జ్వరం కేసులు నమోదు కాలేదు. జిల్లా వైద్య విభాగం సహకారంతో అవసరమైన అన్ని శానిటేషన్, ఆరోగ్య పరిరక్షణ చర్యలు అమలు చేయబడుతున్నాయి. రెండు గురుకులాల్లోనూ ప్రత్యేక ఆరోగ్య పర్యవేక్షకులు అందుబాటులో ఉండి, నిరంతర పర్యవేక్షణతో ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తున్నారు.ండు పాఠశాలల్లో సమగ్ర జ్వరం సర్వే నిర్వహించబడింది. నర్సాపురం గురుకులంలో గత వారం నుండి సాధారణ జ్వరాలు 1%-%2 కేసులు మాత్రమే గుర్తించబడ్డాయి. రంగాపురం గురుకులంలో ఎక్కడా జ్వరం కేసులు నమోదు కాలేదు. జిల్లా వైద్య విభాగం సహకారంతో అవసరమైన అన్ని శానిటేషన్, ఆరోగ్య పరిరక్షణ చర్యలు అమలు చేయబడుతున్నాయి. రెండు గురుకులాల్లోనూ ప్రత్యేక ఆరోగ్య పర్యవేక్షకులు అందుబాటులో ఉండి, నిరంతర పర్యవేక్షణతో ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తున్నారు.

# పాలకొండలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ

**సీతంపేట ఆగస్ట్ 10(ఎల్లో సింగం)**




రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వమనిస్థానికఎమ్మెల్యే నిమ్మకజయకృష్ణ అన్నారు. రైతులకుఅన్నదాత సుఖీ భవ పథకం కింద నిధులు మంజూరుచేయడంతో ఆది వారం పాలకొండలో తమ క్యాంపుకార్యాలయంనుండి ఎ ఎంసి కార్యాల యం వరకు ట్రాక్టర్ల తోవిజ యోత్సవ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత మొత్తంలో రైతుల ఖాతాలో నిధులు వేసే ఘనత కూటమి ప్రభుత్వందేనని అన్నారు. రైతుల సంక్షేమానికిప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి నగర పంచాయతీ సమన్వయకర్త పల్లా కొండలరావు, మండల టిడిపి అధ్యక్షులు గండిరామునాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు పల్లా కొండలరావు, మండల టిడిపి అధ్యక్షులు గండిరామునాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు గంటా సంతోష్ కుమార్, వైస్ఎంపిపి వాకముడి అనిల్, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు తదితరులు ఉన్నారు.

# ఏపీలో దివ్యాంగులకు ఉచితంగా మూడు చక్రాల మోటారువాహనాలు

రాష్ట్రంలోని దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ వాహనాలు ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ సహకార సంస్థ ( ఏ పి డి ఏ ఎస్ సీ ఏ సీ) మార్గదర్శకాలను విడుదల చేసింది.

**అర్హతలు :**

1. ఆంధ్రప్రదేశ్ లో శాశ్వత నివాసి అయి ఉండాలి 2. 70 శాతంపైగా వైకల్యం కలిగిన 18 నుంచి 45 ఏళ్ల లోపు వారు అర్హులు.

3. కనీసం పదో తరగతి పాసవ్వాలి.

4. రూ.3లక్షలలోపు వార్షిక ఆదా యం ఉండాలి. 5. లబ్ధిదారుల ఎంపికకు రెండు నెలల ముందు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.

6. వారికి సొంత వాహనం ఉండకూడదు.

7. గతంలో ఇటువంటి వాహనాలు తీసుకుని ఉండకూడదు.

: గతంలో దరఖాస్తు చేసినప్ప టికీ ఇవి మంజూరు కాకపోతే కొత్తగా దర ఖాస్తు చేసుకునేందుకు అర్హులే.

**కావలసిన పత్రాలు :**

1. జిల్లా మెడికల్ బోర్డు వారు ఇచ్చిన సదరం ధ్రువపత్రం.

2. ఆధార్ కార్డు,

3.ఎస్ ఎస్ సీ ధ్రువపత్రం,

4.ఎస్ సీ. ఎస్ టీ అయితే కుల ధ్రువీకరణపత్రం,

5. దివ్యాం గుల పూర్తి ఫొటోను పాస్పోర్టు సైజులో ఉన్నది.

6. ఆదాయ ధ్రువీకరణ పత్రం (01-01-2022 తరువాత తీసుకొని ఉండాలి )

7. ( విద్యార్థి అయితే)

8. ముందుగా ఎటువంటి వాహనం తీసుకోలేదు. అని మరియు అన్ని వివరాలు సరిగా ఇస్తున్నట్టు సెల్ఫ్ డిక్లరేషన్.

రిజర్వేషన్

మహిళలు - 50%

పురుషులు - 50%

ఎస్ సీ.-16%

ఎస్ టీ -7%

+వఅవతీఖ్రీ - 77%

ఎస్ సీ. ఎస్ టీ మరియు మహిళల - పురుషుల లో ఒకరికి రిజర్వేషన్ తగిన దరఖాస్తు రానిచో మరొకరికి వారికి ఇవ్వటం జరుగును.

ప్రాధాన్యత : 1. పి జి విద్యార్థులు

2. సెల్ఫ్ /వెజ్ /శాలరీ పొందుతు డిగ్రీ చేసిన వారికి

చివరి తేదీ :ఆన్లైన్ ద్వారా అక్టోబర్ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది.



## గిరిజన అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం జి నెం - 3 స్థానంలో ప్రత్యామ్నాయ జీ ఓ తెచ్చేది కూటమి ప్రభుత్వంమే, రాష్ట్ర జి సీ సీచైర్మెన్ కిడారి శ్రావణ్ కుమార్

రంపచోడవరం ఆగస్టు 10 (ఎల్లో సింగం ప్రతినిధి ):

అల్లూరి జిల్లా కేంద్రం లో అరకు టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు జి సీ సీ చైర్మెన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ దినోత్సవం వేడుకలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాకతో పండగ వాతావరణంతో జరిగిందని ఆదివాసీ దినోత్సవం వేడుకలు జరిపి విజయవంతం చేసిన అధికారులకు ఆదివాసీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆదివాసీ ప్రాంత అభివృద్ధికి ఐటిడిఏలు ఏర్పాటు చెయ్యడంతో పాటు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం 275 జి ఓ తేవటం నారా చంద్రబాబు నాయుడు జి ఓ నెం - 3 తేవటం వల్ల వందలాది కుటుంబాలు ఆర్థిక అభివృద్ధితో పాటు ఉన్నత స్థానాలకు వెళ్లడానికి ఆదివాసులకు టిడిపి ప్రభుత్వం ఎంతో చేసిందని గత 5 ఏళ్లలో జి ఓ నెం - 3 పై నోరు మెదపని వైసిపి నేడు జి ఓ నెం- 3 అంటూ మాట్లాడాడని ప్రజలు ఎవరూ వైసిపి కి మద్దతు పలికే పరిస్థితి లేదు అని జి ఓ నెం- 3 స్థానంలో ప్రత్యామ్నాయం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని వైసిపి మాయ మాటలకు ప్రజలు మోసపోయే పరిస్థితి ఇప్పుడు లేదు అని, అరకు కాఫీ ప్రపంచ బ్రాండ్ కావాలని ప్యారిస్ లో కూడా అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేశామని కొత్తగా మరో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేశామని కొత్తగా మరో లక్ష ఎకరాల్లో కాఫీ తోటలు పెంచలని ప్రయతిస్తున్నామని అరకు , లంబసింగి, మరిడిమిల్లి



టూరిజం అభివృద్ధికి కృషి చేస్తాం అని ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ మొదకొండమ్మ తల్లి అభివృద్ధి కి 2 కోట్లు మంజూరు చేశాం అని ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వాలని ధ్యేయంతో 54 వేల ఇల్లులు ఇస్తామని ప్రతి మారుమూల గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నామని కూటమి ప్రభుత్వంతోనే ఆదివాసీ ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందుతుందని జి ఓనెం - 3 తో ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యమయం జి ఓ తెస్తుందని రాష్ట్రజి సీ ౹ చైర్మెన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు సర్పంచ్ వెంకటరమణ రాజు, టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ గంగమ్మ తల్లికి క్షీరాభిషేకం



రేణిగుంట ఆగస్టు 10/ఎల్లో సింగం

రేణిగుంట పట్టణంలో వెలిసిన శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవాలకు ఆదివారం అమ్మవారికి పాలాభిషేకంతో అంకురార్పణ జరిగింది. గంగ జాతర ఉత్సవాలకు ఆలయ నిర్వాహ కమిటీ భారీ ఏర్పాటు చేపట్టింది. గంగమ్మ గుడి నుంచి బస్టాండ్ వరకు చదువు పందిళ్లు ఏర్పాటు చేశారు. నడివీధి గంగమ్మ త్రిశూలం నుంచి ముత్తైదులు 216 కలశాలతో పాలను తీసుకుని డప్పు దరువుల మధ్య ఊరేగింపుగా గంగమ్మ గుడి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో అమ్మవారి మూల విరాట్ కు అత్యంత వైభవంగా క్షీరాభిషేకం జరిగింది. అమ్మవారి పాలాభిషేకం మహోత్సవాన్ని ఇటలీకి చెందిన దంపతులు వీక్షించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. పాలాభిషేకం అనంతరం అమ్మవారి విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యకర్తల సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సోలా మల్లికార్జున్రెడ్డి, సదాశివరెడ్డి, జ్యోతి నారాయణ, ఉమేష్ ముదిరాజ్, లక్ష్మణ్ రెడ్డి, వి ఆర్ రావణ, చినబాబు, సూరి, రేణు ,భాస్కర్, వార్డు సభ్యులు ఎంజి రాజేష్ , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మైత్రీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం!

మచిలీపట్నం:: ఆగస్టు :10: ఎల్లో సింగం న్యూస్.

గత మూడు సంవత్సరాలుగా మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో 650 పైగా"సేవా కార్యక్రమాలు "నిర్వహించిన మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10.08.2025 ఆదివారం నాడు "రక్తదానం - మహాదానం "అనే కార్యక్రమం క్రింద "మెగా రక్తదాన శిబిరం" వేడుక ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న బెల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీస్ నందు నిర్వహించబడింది. గత రెండు వారాలుగా సామాజిక మాధ్యమాలలో రక్తదానం శిబిరం గురించి విస్తృత ప్రచారం గావించి "మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి



రక్తనిధి సిబ్బంది "సహకారంతో నేడు దాదాపు 50 మంది రక్తదాతల నుండి రక్తం స్వీకరించి సర్వజన ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు వారికి జమజేయడం జరిగింది. ఈ మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి సూపర్నిటెండెంట్ డాక్టర్ శ్రీమతి ఆశాలత, గౌరవ అతిథిగా ప్రముఖ సంఘ సేవకులు లాయర్ లంకిశెట్టి బాలాజీ గారు, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి డాక్టర్ పావని హాజరైనారు. సభకు అధ్యక్షత వహించిన మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్ గారు మాట్లాడుతూ రక్తదానం ,అవయవదానం గురించి ప్రాథమిక విద్య నుండే బాల బాలికల హృదయాల్లో నాటుకునే విధంగా కృషి జరగాలని అన్నారు. ముఖ్యఅతిథి డాక్టర్ ఆశాలతగారు మాట్లాడుతూ రక్తదాన ఆవశ్యకతను, రక్తదాతలు అందించే రక్తాన్ని వివిధ పద్ధతుల్లో విడగొట్టి ఏ విధంగా రోగులకు వైద్యం అందించే సమయంలో ఏ విధంగా మనం ఇచ్చిన రక్తం ఉపయోగపడుతుందో సవివరంగా వివరించారు. గౌరవ అతిథి లంకిశెట్టిబాలాజీ గారు మాట్లాడుతూ మైత్రి ఫౌండేషన్ చేస్తున్న సేవలను శ్లాఘిగస్తూ , ఫౌండేషన్ సభ్యులకు అభినందనలు తెలియజేసినారు. ముఖ్యంగా ఈ బ్లడ్ క్యాంపులో ఉపాధ్యక్షుడు కాసాని ప్రసాద్ గారి గ్రామం పిల్లారి శెట్టిపాలెం గ్రామానికి చెందిన 24 మంది యువకులు రక్తదానం చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఏఆర్కే వరప్రసాద్ గారు, ఉపాధ్యక్షులు కాసాని ప్రసాద్ గారు,సహకార్యదర్శి దీప్తి గారు, బ్లడ్ కమిటీ చైర్మన్ రమాదేవి గారు, ఫుడ్ కమిటీ చైర్మన్ అనిల్, గౌరవసభ్యులు రామకృష్ణ మాస్టారు , నిరంజన్ రావు గారు పాల్గొన్నారు.

## బెంగళూరు నుంచి వచ్చి రాఖీ కట్టించుకున్న తమ్ముడు....

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :

బొబ్బిలి మండలం జగన్నాథ పురం గ్రామం లో నివాసం ఉంటున్న తెంటు అరుణ కుమారి వద్దకు బెంగళూరు విజ్ఞాన్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న అయిన ఆమె తమ్ముడు రాజేష్ బెంగ ళూరు నుంచి శనివారం రాత్రి 11 గంటలకు వ చ్చారు.అక్క అరుణ చే రాఖీ



కట్టించుకున్నారు. ఆమెకు ఆశీర్వాదాలు అందజేసి బహుమతు లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అక్క అరుణ మాట్లాడు తూ మేము అన్ని పం డుగల్లోను కచ్చితంగా కలుసుకుంటాం.రక్తసం బంధమే అయినా స్నేహితుల మాదిరిగా ఉంటాం. ప్రతి ఏటా క్ర మం తప్పకుండా తమ్ము డుకు రాఖీ కడతాను.ఆ క్షణాలు నాకెంతో అను భూతిని కలిగిస్తాయి. నాన్న తర్వాత తమ్ము డు అంతటి ఆప్యాయ తను పంచుతాడు అని అరుణ అన్నారు...

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in